**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.05.2018.**

## భారత ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్

గన్నవరం మండలంలోని కొండపావులూరు గ్రామంలో ది.22.05.2018న జాతీయ విపత్తుల శిక్షణా సంస్థ రాష్ట్ర కార్యాలయానికి శంఖుస్థాపనకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారు విచ్చేయుచున్న సందర్భంగా, విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు, కొండపావులూరు గ్రామానికి వెళ్ళి బందోబస్తు ఏర్పాట్లను ది.21.05.2018న పర్యవేక్షించడం జరిగింది.

ఈ సంర్భంగా ఉపరాష్ట్రపతి గారు స్వర్ణభారతీ ట్రస్టు నుండి రోడ్డు మార్గం గుండా కొండ పావులూరు చేరుకునే విదంగా రూటును మరియు కొండ పావులూరు మీటింగ్ జరుగు ప్రాంతాన్ని మరియు ఉపరాష్ట్రపతి గారు ప్రసంగించే స్టేజి చుట్టు ప్రక్కల జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అధికారులు మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో చర్చించి, తగిన సూచనలు మరియు సలహాలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ లా & ఆర్డర్ డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, సి.ఎస్.డబ్ల్యూ డి.సి.పి శ్రీ అమర్‌నాథ్ గారు, ఇంఛార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి శ్రీ నాగరాజు గారు, ఈస్ట్ జోన్ ఏ.సి.పి శ్రీ విజయ భాస్కర్ గారు, సి.ఎస్.డబ్ల్యూ ఏ.సి.పి శ్రీ శ్రీనివాస్ గారు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు తదితరు పాల్గోన్నారు.

-- xx --